పోలింగ్ సజావుగా నిర్వహించాలి

మెదక్ ఎంపీ నియోజకవర్గ జనరల్ అబ్జర్వర్ సమీర్ మాధవ్ కుర్టుకోటి

నర్సాపూర్‌లోని బీవీఆర్ఐటీ కౌంటింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న మెదక్ పార్లమెంట్ నియోజకవర్గ జనరల్ అబ్జర్వర్ సమీర్ మాధవ్ కుర్టుకోటి

నర్సాపూర్, ఏప్రిల్ 25: పోలింగ్ రోజున ఓటర్లకు అన్ని సౌకర్యాలు కల్పించాలని మెదక్ ఎంపీ నియోజకవర్గ జనరల్ అబ్జర్వర్ సమీర్ మాధవ్ కుర్టుకోటి అధికారులను ఆదేశించారు. గురువారం నర్సాపూర్‌లోని బీవీఆర్ఐటీ కళాశాలలో మెదక్‌కు సంబంధించిన ఐదు అసెంబ్లీ సెగ్మెంట్ల కౌంటింగ్ హాళ్లు, గిరిజన గురుకుల పాఠశాలలోని రెండు అసెంబ్లీ సెగ్మెంట్లు, కౌంటింగ్ సెంటర్లను పోలీస్ అబ్జర్వర్ డాక్టర్ రామేశ్వర్ సింగ్, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లుతో కలిసి పరిశీలించారు. కౌంటింగ్ సెంటర్లలో జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. అనంతరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించారు. ఆ తర్వాత నర్సాపూర్ సమీపంలోని మల్లన్న గుడి వద్ద ఏర్పాటు చేసిన ఎస్ఎస్‌టీ చెక్‌పోస్ట్, శభాష్‌పల్లి క్రాస్ రోడ్డు వద్దనున్న చెక్‌పోస్ట్, మల్కాపూర్ క్రాస్ రోడ్డు వద్దనున్న చెక్‌పోస్ట్‌ను పరిశీలించారు. వారి వెంట నర్సాపూర్ అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి జగదీశ్వర్‌రెడ్డి, తహసీల్దార్లు కమలాద్రి, పర్వీన్ షేక్, ఆర్ఐ ఫైజల్ ఉన్నారు.

మోసపూరిత హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్

సమావేశంలో మాట్లాడుతున్న ఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

- నారాయణఖేడ్ అభివృద్ధికి ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వాలి
- మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

పెద్దశంకరంపేట, ఏప్రిల్ 25: మోసపూరిత హామీలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి అన్నారు. గురువారం ఎంపీపీ జంగం శ్రీనివాస్ నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బీఆర్ఎస్ హయాంలో నారాయణఖేడ్ ప్రాంత రైతులకు బసవేశ్వర, సంగమేశ్వర లిఫ్ట్ ద్వారా సాగునీరు అందించేందుకు కృషి చేస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని రద్దు చేసిందన్నారు. పెద్దశంకరంపేట మండలానికి కాళేశ్వరం 19 ప్యాకేజీ ద్వారా తాగు, సాగు నీరు అందించేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు చేయడం సరి కాదన్నారు. 6 గ్యారెంటీలు, 420 హామీలు అమలు చేయడంతో పూర్తిగా విఫలమైందన్నారు. ఈ ఎన్నికల్లో జహీరాబాద్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి గాలి అనిల్‌కుమార్‌కు మద్దతు తెలపాలన్నారు. సమావేశంలో జడ్పీటీసీ విజయరామరాజు, మండల రైతు బంధు అధ్యక్షుడు సురేశ్‌గౌడ్, నాయకుడు శంకర్‌గౌడ్ తదితరులున్నారు.

సీఎం సభకు భారీగా తరలిరావాలి: మంత్రి దామోదర

కార్యకర్తల సమావేశానికి హాజరైన మంత్రి దామోదర రాజనర్సింహ, తదితరులు

రేగోడ్, ఏప్రిల్ 25: పెద్దశంకరంపేటలో శుక్రవారం నిర్వహించనున్న సీఎం సభకు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ పిలుపునిచ్చారు. గురువారం రేగోడ్‌లో నిర్వహించిన సమావేశం నిర్వహించారు. పీఏసీఎస్ మాజీ చైర్మన్ శ్యామ్‌రావు కులకర్ణి నివాసంలో నిర్వహించిన చండీయాగం, గణపతి పూజకు హాజరయ్యారు. అనంతరం గొల్ల కృష్ణమూర్తి, పలువురు కాంగ్రెస్‌లో చేరారు. పీసీసీ సభ్యుడు ఎం.కిషన్, పార్టీ మండల అధ్యక్షుడు దిగంబర్‌రావు, జడ్పీటీసీ యాదగిరి, ఎంపీపీ సరోజన సాయిలు, కోఆప్షన్ సభ్యుడు చోటుమియ, మాజీ జడ్పీటీసీ రాజేందర్ పాటిల్, యువజన నాయకుడు శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

మూడోసారి బీజేపీ అధికారంలోకి రావడం ఖాయం

సమావేశంలో మాట్లాడుతున్న ఖేడ్ మాజీ ఎమ్మెల్యే విజయపాల్‌రెడ్డి

పెద్దశంకరంపేట, ఏప్రిల్ 25: మోదీ ఆధ్వర్యంలో కేంద్రంలో మూడోసారి బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని మాజీ ఎమ్మెల్యే విజయపాల్‌రెడ్డి అన్నారు. గురువారం పార్టీ మండల అధ్యక్షుడు కోనం విఠల్ ఆధ్వర్యంలో బూత్‌స్థాయి అధ్యక్షులు, కార్యకర్తల సమావేశం నిర్వహించారు. జహీరాబాద్ ఎంపీ అభ్యర్థి బీబీ పాటిల్ గెలుపు కోసం కృషి చేయాలన్నారు. సమావేశంలో మాజీ సర్పంచ్‌లు సూర్యప్రకాశ్, అశోక్, సుభాష్, ప్రావన్, కృష్ణ, బాబూ రాథోడ్, శ్రీహరి, రాజు, లక్ష్మణ్, సురేశ్, విజయ్ తదితరులున్నారు.

కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేయాలి

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో మధులత

నర్సాపూర్, ఏప్రిల్ 25: ఉపాధి కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేయాలని, ఇందుకు పదివేల ప్యాకెట్లు అదనంగా ఇవ్వాలని వైద్య సిబ్బందిని ఎంపీడీవో మధులత ఆదేశించారు. గురువారం నర్సాపూర్ మండల పరిషత్ సమావేశ మందిరంలో ఎంపీపీ జ్యోతి అధ్యక్షతన సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఎండల తీవ్రత దృష్ట్యా తాగునీటి ఇబ్బందులు రాకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఆదర్శ పాఠశాలలో భాగంగా మరమ్మతులు చేయడానికి కమిటీలు ఏర్పాటు చేశామన్నారు. 45 రోజుల్లో మరమ్మతులు పూర్తి చేస్తామని పీఆర్ఏఈ స్వామిదాస్ పేర్కొన్నారు. సమావేశంలో ఎంపీటీసీలు, మండలస్థాయి అధికారులు పాల్గొన్నారు.

వెంకట్రామిరెడ్డికి భారీ విజయం ఖాయం

- చేగుంటలో బైకు ర్యాలీలో దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి
- నామినేషన్‌కు అన్ని ప్రాంతాల నుంచి తరలిన ప్రజాప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు

చేగుంట నుంచి మెదక్‌కు బైకు ర్యాలీలో వెళ్తున్న దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి తదితరులు

చేగుంట, ఏప్రిల్ 25: మెదక్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థిగా వెంకట్రామిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం మోస పూరిత హామీలిచ్చి గద్దెనెక్కిందని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి అన్నారు. గురువారం చేగుంటలోని సాయి బాలాజీ గార్డెన్ వద్ద ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి బీఆర్ఎస్ జెండా ఊపి బైకు ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ తప్పుడు వాగ్దానాలతో గద్దెనెక్కి పథకాలు అమలు చేయడంలో నిర్లక్ష్య ధోరణి వహిస్తున్నదన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో చేగుంట, నార్సింగి బీఆర్ఎస్ మండలాల అధ్యక్షులు కోమండ్ల నారాయణరెడ్డి, మైలరాం బాబు, జడ్పీటీసీ బాణపురం కృష్ణారెడ్డి, వైస్ ఎంపీపీ దొబ్బల సుజాత, మాజీ వైస్ ఎంపీపీ ఆకుల మల్లేశంగౌడ్, జిల్లా నాయకులు రంగాయ్యగారి రాజిరెడ్డి, సుభాష్‌రెడ్డి, నాయిని రాజ్‌గోపాల్, సొసైటీ చైర్మన్ వంటరి కొండల్‌రెడ్డి, వైస్ చైర్మన్ నారాయణరెడ్డి, చేగుంట మాజీ సర్పంచ్ మంచికట్ల శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు ఎర్ర యాదగిరి, ఎంపీటీసీలు గణేశ్, హోళియనాయక్, బక్కిలక్ష్మీ రమేశ్, మాజీ సర్పంచులు కుమ్మరి శ్రీనివాస్, కొటారి అశోక్, కారింగుల సంతోషిస్దిద్దెడ్డి, మైనార్టీ మండల అధ్యక్షుడు మమ్మద్ అలీ తదితరులు అధిక సంఖ్యలో బైకు ర్యాలీలో పాల్గొన్నారు.

నర్సాపూర్ నుంచి ఎమ్మెల్యే ఆధ్వర్యంలో..

నర్సాపూర్, ఏప్రిల్ 25: బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థిగా వెంకట్రామిరెడ్డి నామినేషన్‌కు నర్సాపూర్ మున్సిపల్, వివిధ గ్రామాల నుంచి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో మెదక్‌కు తరలివెళ్లారు. నర్సాపూర్‌లో ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో నాయకులు భారీగా తరలివెళ్లారు. పెద్దచింతకుంట గ్రామం నుంచి వైస్ ఎంపీపీ వెంకటనర్సింగరావు, మాజీ సర్పంచ్ శివకుమార్ ఆధ్వర్యంలో కార్యకర్తలు, ప్రజలు మెదక్ బయలుదేరారు.

ప్రజలంతా బీఆర్ఎస్ వైపే: ర్యాకల శేఖర్‌గౌడ్

మనోహరాబాద్, ఏప్రిల్ 25: ప్రజలంతా బీఆర్ఎస్ వైపే ఉన్నారని, ఈ ఎన్నికల్లో భారీ మెజార్టీతో పార్టీ ఎంపీ అభ్యర్థులు గెలుస్తారని రాష్ట్ర నాయకుడు ర్యాకల శేఖర్‌గౌడ్ అన్నారు. గురువారం స్థానికంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆరు గ్యారెంటీలు, 420 హామీలను వంద రోజుల్లో నెరవేరేస్తామని గద్దెనెక్కిన సీఎం రేవంత్‌రెడ్డి పూటకో మాట చెబుతూ ప్రజలను మోసం చేశారన్నారు. కేసీఆర్ అమలు చేసిన సంక్షేమ పథకాలే ప్రజలకు అందుతున్నాయన్నారు. మిషన్ భగీరథ నీళ్లు వచ్చే రోజులు పోయి బిందెలు పట్టుకుని రోడెక్కాల్సిన దుస్థితి నెలకొన్నదన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో రెండు మండలాల నుంచి భారీ మెజార్టీని బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డికి అందిస్తామన్నారు. సమావేశంలో బీఆర్ఎస్ తూప్రాన్ మండల అధ్యక్షుడు బాబుల్‌రెడ్డి, మనోహరాబాద్ మండల అధ్యక్షుడు పురం మహేశ్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

నర్సాపూర్: పెద్దచింతకుంట గ్రామం నుంచి తరలుతున్న వైస్ ఎంపీపీ వెంకటనర్సింగరావు, కార్యకర్తలు

మనోహరాబాద్ మండలం నుంచి మెదక్‌కు తరలివెళ్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

తూప్రాన్ మండలం నుంచి మెదక్‌కు తరలివెళ్తున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు

నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డికి ఘన సన్మానం

నర్సాపూర్‌లో ఎమ్మెల్యే సునీతారెడ్డిని సన్మానిస్తున్న షేక్ హుస్సేన్



వెల్దుర్తిలో ఎమ్మెల్యేను సత్కరిస్తున్న నాయకులు

వెల్దుర్తి, ఏప్రిల్ 25: మండలంలోని బండపోసాన్‌పల్లిలో నిర్మించిన పెద్దమ్మతల్లి ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠ ఉత్సవాల్లో నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి గురువారం పాల్గొన్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఎమ్మెల్యేను ముదిరాజ్ సంఘం సభ్యులు సత్కరించారు. ఎమ్మెల్యే వెంట జడ్పీటీసీ రమేశ్‌గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ అనంతరెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు భూపాల్‌రెడ్డి, నాయకులు నర్సింలు, విఘ్నేశ్, నాగరాజు, పోచయ్య, కిష్టారెడ్డిలతో పాటు పలువురు ఉన్నారు.

ఈద్ మిలాప్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే

నర్సాపూర్, ఏప్రిల్ 25: పట్టణానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు షేక్ హుస్సేన్ గురువారం నిర్వహించిన ఈద్ మిలాప్ కార్యక్రమానికి ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను షేక్ హుస్సేన్ సత్కరించారు. ఎమ్మెల్యేతో బీఆర్ఎస్ నాయకులు సంతోష్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, శశిధర్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ నయీమొద్దీన్, సత్యంగౌడ్, తొంట వెంకటేశ్, సూరారం నర్సింహులు, మక్సూద్, మోబిన్, మోసిన్ తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కుపై అవగాహన

నిజాంపేటలో ఓటు హక్కుపై అవగాహన కల్పిస్తున్న కళాకారులు

నిజాంపేట, ఏప్రిల్ 25: లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో తెలంగాణ సాంస్కృతిక కళాసారథి కళాకారులు నిజాంపేట, చల్మెడ గ్రామాల్లో ఓటు హక్కుపై గురువారం అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కళాకారులు సిద్ధయ్య, ఎల్లయ్య, కృష్ణ, విజయలక్ష్మి, దేవదాస్, మాధవి, శేఖర్, రామారావు తదితరులు ఉన్నారు.

పోలీస్ అబ్జర్వర్‌గా డీఐజీ రామేశ్వర్ సింగ్



ఎంసీఎంసీ, మీడియా సెంటర్ పరిశీలించిన పోలీస్ పరిశీలకుడు రామేశ్వర్‌సింగ్

మెదక్, (నమస్తే తెలంగాణ)/ మెదక్ అర్బన్, ఏప్రిల్ 25: పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో జిల్లాకు పోలీస్ అబ్జర్వర్‌గా డీఐజీ డాక్టర్ రామేశ్వర్ సింగ్ గురువారం విచ్చేశారు. జిల్లా శాంతి భద్రతల నిర్వహణ, అంతర్రాష్ట్ర, జిల్లాలో ఏర్పాటు చేసిన చెక్ పోస్టులు, ఇప్పటివరకు పట్టుబడిన అక్రమ మద్యం, డబ్బు, ఎన్నికల సమయంలో కేంద్ర బలగాల వినియోగం, పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక చర్యలు తదితర అంశాలపై ఇరువురు చర్చించారు. అనంతరం నర్సాపూర్ బీవీఆర్ఐటీ కళాశాల, అల్లూరి సీతారామరాజు గురుకుల పాఠశాలలో ఏర్పాటు చేసిన ఈవీఎం స్ట్రాంగ్ రూమ్‌ను సందర్శించి, అక్కడి సిబ్బందికి సూచనలు చేశారు. ఎన్నికలను ప్రభావితం చేసే ఎలాంటి అంశమైనా పరిశీలించాలని డీఐజీ రామేశ్వర్‌సింగ్ ఆదేశించారు. జిల్లాలో ఎన్నికలను ప్రభావితం చేసే అంశం ప్రజల దృష్టికి వస్తే తన సెల్ 9177299185కు ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. వారితో పాటు అదనపు ఎస్పీ మహేందర్, ఎస్పీ సీఐ సందర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

ఎంసీఎంసీ, మీడియా సెంటర్ పరిశీలన

కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన ఎంసీఎంసీ మీడియా సెంటర్‌ను అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఎస్పీ బాలస్వామితో కలిసి డీఐజీ డాక్టర్ రామేశ్వర్‌సింగ్ పరిశీలించారు. జిల్లాలోని చెక్‌పోస్టుల వద్ద ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల రికార్డింగ్, పనితీరును పరిశీలించారు. సి విజిల్‌లో వచ్చిన ఫిర్యాదులు, వాటి పరిష్కారాలు, ఎస్ఎస్‌టీ, ఎఫ్ఎస్‌టీ టీం పనితీరు, పెయిడ్‌న్యూస్, పత్రికా ప్రకటనలు, ఎలక్ట్రానిక్ మీడియా రికార్డింగ్ పనితీరును ఎంసీఎంసీ నోడల్ అధికారి రామచందర్ రాజును అడిగి తెలుసుకున్నారు.

బడుగుల బిడ్డను.. ఆశీర్వదించండి

కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి నీలం మధు

వెల్దుర్తి, ఏప్రిల్ 25: బడుగు బలహీన వర్గాలకు చెందిన బిడ్డనైన తనను గెలిపించాలని కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి నీలం మధు అన్నారు. గురువారం మాసాయిపేట, వెల్దుర్తి, రామంతాపూర్, బొమ్మారం, కొప్పులపల్లి, కుకునూర్, మంగళపర్తి, మానేపల్లి గ్రామాల్లో ప్రచారం చేశారు. నియోజకవర్గ ఇన్‌చార్జి ఆవుల రాజిరెడ్డి, డీసీసీ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్, మాజీ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, మహిళా నాయకురాలు సుహాసినిరెడ్డితో కలిసి ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ తనను గెలిపిస్తే ఎంపీ నిధుల్లో 10 శాతం నిధులను మహిళల ఆర్థికాభివృద్ధి కోసం చిన్న తరహా పరిశ్రమలను మహిళలతో ఏర్పాటు చేయిస్తానన్నారు. యువతకు ఉపాధి కల్పన కోసం పరిశ్రమలు తెస్తానన్నారు. అంతకుముందు మాసాయిపేట బంగారమ్మ, రామంతాపూర్ ఎల్లమ్మ, దర్గాల్లో ప్రత్యేక పూజలు చేశారు. ప్రచారంలో మండలాల పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్‌రెడ్డి, మహేశ్‌రెడ్డి, వైస్ ఎంపీపీ సుధాకర్‌గౌడ్, ఎంపీటీసీ క్రిష్ణారెడ్డి, నాయకులు నరేందర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, సిద్దిరాములు గౌడ్, వెంకట్‌రెట్టి, మల్లేశం పాల్గొన్నారు.

వెల్దుర్తి సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి నీలం మధు

అంబులెన్స్‌లో క్షతగాత్రులను పరామర్శిస్తున్న మెదక్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి

వేర్వేరు ప్రమాదాల్లో ముగ్గురికి తీవ్రగాయాలు

చేగుంట, ఏప్రిల్ 25: వేర్వేరు ప్రమాదాల్లో ముగ్గురికి తీవ్ర గాయాలైన ఘటన చేగుంట, నార్సింగి పోలీస్‌స్టేషన్ల పరిధిలో గురువారం జరిగాయి. చేగుంట మండలం బీ కొండాపూర్ గ్రామానికి చెందిన ఏసు, స్వామి మెదక్‌లోని బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి నామినేషన్ కార్యక్రమానికి వెళ్లి, తిరిగి వస్తున్నారు. కొంటూర్ సమీపంలోని చెరువు కట్ట వద్ద ట్రాక్టర్‌ను చేగుంట వైపు నుంచి మెదక్ వైపు వస్తున్నది. డ్రైవర్ అజాగ్రత్తగా నడిపి ఏసు, స్వామి వస్తున్న ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో ఇరువురికి తీవ్ర గాయాలయ్యాయి. దీంతో 108 వాహనంలో మెదక్ ఏరియా దవాఖానకు, అక్కడ నుంచి రెండు అంబులెన్స్‌లలో హైదరాబాద్‌లోని యశోద దవాఖానకు తరలించారు. మెదక్ ఏరియా దవాఖానకు బీఆర్ఎస్ మెదక్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు దేవేందర్‌రెడ్డి చేరుకుని క్షతగాత్రులతో మాట్లాడారు. పూర్తిగా కోలుకునే వరకు వైద్యం అందించేందుకు కృషి చేస్తామన్నారు. వారి వెంట టీఏ న్జీవో ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షుడు మెడిశెట్టి శ్యామ్‌రావు, నాయకులు రంగయ్యగారి రాజిరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు కోమండ్ల నారాయణరెడ్డి, జిల్లా ఆత్మకమిటీ మాజీ చైర్మన్ గొర్రె వెంకట్‌రెడ్డి, నాయకులు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి, వెంకట్‌రెడ్డి, సుభాష్‌రెడ్డి, రాజిరెడ్డి, సొసైటీ చైర్మన్ వంటరి కొండల్‌రెడ్డి, వైస్ చైర్మన్ తానీషా, రఘురాములు, మైలరాం బాబు తదితరులున్నారు.

బీజేపీ ఎంపీ అభ్యర్థి బీబీ పాటిల్ వాహనం ఢీకొని ఒకరు..

జహీరాబాద్ బీజేపీ ఎంపీ అభ్యర్థి బీబీ పాటిల్ వాహనం ఢీకొని నార్సింగి మండలంలోని సంకాపూర్ గ్రామానికి చెందిన బోయిని యాదగిరి తీవ్రంగా గాయపడ్డాడు. యాదగిరి తాపీ మేస్త్రీగా పనిచేస్తాడు. గురువారం రామాయంపేట నుంచి సంకాపూర్‌కు తన ద్విచక్రవాహనంపై వెళ్తున్నాడు. జెప్తి శివునూర్ 44వ జాతీయ రహదారి వద్ద హైదరాబాద్ వైపు నుంచి కామారెడ్డికి అతి వేగంగా వెళ్తున్న జహీరాబాద్ బీజేపీ ఎంపీ అభ్యర్థి బీబీ పాటిల్ వాహనం యాదగిరి వాహనానికి ఢీకొట్టింది. తీవ్రగాయాలైన యాదగిరిని చికిత్స నిమిత్తం 108 వాహనంలో రామాయంపేట ప్రభుత్వ దవాఖానకు, పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌లోని ఓ దవాఖానకు తరలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు నార్సింగి ఎస్సై ఖాజా మోయినోద్దీన్ తెలిపారు.

ప్రమాదానికి కారణమైన జహీరాబాద్ బీజేపీ ఎంపీ అభ్యర్థి బీబీ పాటిల్ వాహనం, చిత్రంలో క్షతగాత్రుడు యాదగిరి

జేఈఈ మెయిన్స్‌లో గురుకుల విద్యార్థుల ప్రతిభ

ప్రవీణ్‌కుమార్

నర్సాపూర్, ఏప్రిల్ 25: జేఈఈ మెయిన్స్ 2024లో గిరిజన ప్రతిభా కళాశాల టీటీడబ్ల్యూఆర్ సీవోఈ(బి) నర్సాపూర్ విద్యార్థులు తమ ప్రతిభను చాటారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ భిక్షమయ్య మాట్లాడుతూ ప్రవీణ్‌కుమార్ 94.09 శాతం మార్కులతో 847వ ర్యాంక్ సాధించాడన్నారు. ఈ పరీక్షకు 33 మంది హాజరు కాగా 17 మంది విద్యార్థులు జేఈఈ అడ్వాన్స్ పరీక్షకు అర్హత సాధించినట్లు తెలిపారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఆర్‌సీవో సంపత్‌కుమార్, వైస్ ప్రిన్సిపాల్ కళ్యాణి, సీనియర్ అధ్యాపకులు వెంకటయ్య, సుదీంద్ర తదితరులు అభినందించారు.

నార్లపూర్ వాసికి డాక్టరేట్

బత్తుల భూపాల్

నిజాంపేట, ఏప్రిల్ 25: మండలంలోని నార్లపూర్ గ్రామానికి చెందిన బత్తుల భూపాల్ ఉస్మానియా యునివర్సిటీలో రాజనీతి శాస్త్రంలో 'రైట్ టు ఎడ్యుకేషన్ యాక్ట్ అండ్ ఇట్స్ ఇంప్లిమెంటేషన్' అంశంపై 2009– 2016 వరకు పరిశోధన చేశారు. ఈ నెల 23న డా.ఎం.రమణ ఆధ్వర్యంలో పీహెచ్‌డీ పట్టా పొందారు. భూపాల్‌ను తల్లిదండ్రులు, ప్రజాప్రతినిధులు, స్నేహితులు, స్థానికులు అభినందించారు.

దోమల నివారణకు చర్యలు చేపట్టాలి

రామాయంపేట, ఏప్రిల్ 25: ప్రజలు దోమల నివారణ చర్యలు చేపట్టాలని, లేకుంటే మలేరియా, ఫైలేరియా వచ్చే అవకాశాలు ఉంటాయని డి.ధర్మారం పీహెచ్‌సీ డాక్టర్ హరిప్రియ అన్నారు. గురువారం ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా పీహెచ్‌సీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు.

నర్సరీలపై షెడ్‌నెట్లు వేసుకోవాలి

నర్సరీని పరిశీలిస్తున్న ఎంపీడీవో

రామాయంపేట, ఏప్రిల్ 25: మండలంలోని నర్సరీల్లో షెడ్‌నెట్లు వేసుకోవాలని, లేకుంటే మొక్కలు ఎండిపోయే ప్రమాదం ఉందని ఎంపీడీవో షాజిల్‌వుద్దీన్ అన్నారు. గురువారం పర్వతాపూర్‌లోని నర్సరీని పరిశీలించారు. కార్యదర్శులు మొక్కలపై గ్రీన్ మ్యాట్లు వేసుకోవాలన్నారు. ఆయనతో మాజీ సర్పంచ్ దయాలక్ష్మి తదితరులు ఉన్నారు.

సమ్మర్ క్రికెట్ కోచింగ్ క్యాంప్ ప్రారంభం

క్యాంప్‌ను ప్రారంభిస్తున్న నిర్వాహకులు

మెదక్ మున్సిపాలిటీ, ఏప్రిల్ 25: హైదరాబాద్ క్రికెట్ కోచింగ్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ఇందిరాగాంధీ స్టేడియంలో హెచ్‌సీఏ ప్రతినిధి మహేందర్‌రెడ్డి, స్పోర్ట్స్ ఫౌండేషన్ శాశ్వత అధ్యక్షుడు శివశంకర్ రావు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సమ్మర్ క్రికెట్ క్యాంప్‌ను క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. క్రీడాకారులకు ఆటలతో పాటు క్రమశిక్షణ అవసరమన్నారు. కార్యక్రమంలో పీఈటీలూ మాధవరెడ్డి, దేవేందర్‌రెడ్డి, వేణుకుమార్, శ్రీనివాస్, స్పోర్ట్స్ అసోసియేషన్ సభ్యులు జుబేర్, అర్జున్, శివనాగ్ పాల్గొన్నారు.

మోదీ సభకు స్థల పరిశీలన

అల్లాదుర్గం, ఏప్రిల్ 25: ఈనెల 30న అల్లాదుర్గం ఐబీ చౌరస్తా వద్ద నిర్వహించనున్న ప్రధాని మోదీ బహిరంగ సభ కోసం మెదక్ డీఎస్పీ రాజేశ్ సభా స్థలాన్ని గురువారం పరిశీలించారు. మెదక్, జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గాల ఎన్నికల ప్రచారం కోసం 30 ఎకరాల్లో బహిరంగ సభ నిర్వహించనున్నారు. ఈ సభకు వివిధ ప్రాంతాల నుంచి వచ్చే వాహనాల కోసం పార్కింగ్ స్థలాన్ని పరిశీలించారు. డీఎస్పీ వెంట సీఐ రేణుకారెడ్డి, ఎస్సై ప్రవీణ్‌రెడ్డి, బీజేపీ జిల్లా నాయకుడు బ్రహ్మం తదితరులు ఉన్నారు.

స్థల పరిశీలన చేస్తున్న డీఎస్పీ